ప్రజాశక్తి
శనివారం 3 ఆగస్టు 2024

ఎల్లవేళలా అందుబాటులో పోలీసులు

ప్రజాశక్తి-నెల్లూరు: పోలీసులు, వైద్యులు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని ఎస్పి జి. కష్ణ కాంత్ అన్నారు. శుక్రవారం కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ది పీఎంపీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా) ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధినిర్వాహణలో వైద్యులు, పోలీసులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటారని ఆయన పేర్కొన్నారు. పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా ప్రత్యేకంగా పి.హెచ్.పి అసోసియేషన్ సహకారంతో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహిస్తుందని పి.హెచ్.పి జిల్లా అధ్యక్షుడు శాఖవరపు వేణుగోపాల్ వివరించారు. అనంతరం ఎస్పీని పి.హెచ్.పి జిల్లా నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సి.పి అండ్ పి.హెచ్.పి.డబ్ల్యూ.ఏ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శాఖవరపు వేణుగోపాల్ గోరంట్ల శేషయ్య, కోశాధికారి దేవరకొండ శ్రీనివాసులు, డివిజన్ సెక్రెటరీ నరసాపురం ప్రసాద్ పాల్గొన్నారు.

సన్మానిస్తున్న దృశ్యం

పెన్నా నదిపై నూతన వంతెన నిర్మాణం త్వరగా పూర్తి చేయరూ..

పెన్నా నదిపై నూతన వంతెన నిర్మాణ పనులు త్వరితగతిన చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు. అదే విధంగా ప్రస్తుతం పాత బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకుంది. ఎప్పుడు ఏమి జరుగుతుం దోనని వాహనదారులు బెంబేలెత్తుతున్నారు. నెల్లూరు నగరం లోనికి వాహనాలు ఉత్తరం వైపు నుంచి ప్రవేశించుటకు ఒకే ఒక్క మార్గం పెన్నా నది పై ఇప్పుడున్న పురాతన వంతెన. ఈ రెండు వరుసల వంతెన 1954లో నిర్మించారు. అప్పటి వాహనాల సంఖ్యతో పోలిస్తే ఇపుడు వాహనాల సంఖ్య గణనీయంగా పెరిగింది. దాంతో ఈ మార్గంలో నిత్యం ట్రాఫిక్ జాములతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మరీ ముఖ్యంగా అత్యవసర విభాగాలకు చెందిన అంబులెన్సు, అగ్నిమాపక వాహనాలు గంటల కొద్ది ఈ వంతెన పై నిలిచి పోతున్నాయి. ఈ బ్రిడ్జి నిర్మించి ఇప్పటికి 70 ఏళ్లు పూర్తి కావస్తున్నా ఎలాంటి మరమ్మతులు చేసిన దాఖలాల్లేక శిథిలావస్థకు చేరుకుంది. నిత్యం ఈ వంతెనపై సామర్థ్యానికి మించి వాహనాలు పోతుండడంతో బేరింగ్ లు నలిగి పోయి, శ్లాబులో పగుళ్లు వస్తున్నాయి. ఎప్పుడు ఏమి జరుగుతుం దోనని భయంతో బిక్కు బిక్కు మంటూ ఈ బ్రిడ్జి దాటే పరిస్థితి ఏర్పడింది.

- శిథిలావస్థకు చేరిన పాత బ్రిడ్జి
- 98.48 కోట్ల వ్యయంతో పనులు
- భయాందోళనలో వాహనదారులు

ప్రజాశక్తి- నెల్లూరు అర్బన్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాత వంతెనకు సమాంతరంగా 680 మీటర్ల పొడవు, 12 మీటర్ల వెడల్పుతో 98.48 కోట్ల వ్యయంతో శెట్టిగుంట రోడ్డు నుంచి వెంకటేశ్వరపురం చింతాలమ్మ గుడి వరకు గల నూతన వంతెనను మంజూరు చేయడం ఎంతో ఊరటనిచ్చే విషయం. అయినప్పటికీ, మూడేళ్లుగా బ్రిడ్జి నిర్మాణంలో పురోగతి లేకపోవడం నగర ప్రజలను ఆందోళనకు గురి చేస్తుంది. నూతన వంతెన నిర్మాణం ఈ విధంగా అసంపూర్తిగా ఉండగానే పాత వంతెన కూలిపోతే పరిస్థితి ఎంత దారుణంగా ఉంటుందో ఊహించడమే కష్టం. పాత వంతెనపై పరిస్థితి ఇంకా దిగజారక ముందే, నూతన వంతెన నిర్మాణం యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయుటకు పాలకులు, అధికారులు తగు చర్యలు చేపట్టాలని నగర ప్రజలు కోరుతున్నారు.కొత్త వంతెన నిర్మాణం పూర్తి చేసి, పాత వంతెనకు మరమ్మతులు చేస్తే, ఈ మార్గం నాలుగు వరుసల రహదారిగా ఏర్పడి , ప్రయాణం ప్రమాదరహితంగా, సౌకర్యవంతంగా మారుతుంది.

నిర్మాణంలో ఉన్న కొత్త బ్రిడ్జి

వంతెన నిర్మాణానికి అడ్డంకిగా మారిన ఆక్రమణలు:

నదికి ఇరువైపులా నది పోరంబోకు స్థలంలో ఆక్రమణలున్నాయి. ఆ ఆక్రమణలు తొలగించకుండా ఈ కొత్త బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసే అవకాశమే లేదు. ఈ ఆక్రమణల తొలగింపునకు అధికారులు ఇంతవరకు ఎలాంటి చర్యలూ చేపట్టకపోవడం అత్యంత శోచనీయం. గత ప్రభుత్వంలో పేదలకు వేల ఇళ్లు మంజూరు చేశారని ప్రచారం జరిగింది. నది పొరుదల ప్రాతంలో ఇళ్లు నిర్మించుకొని అత్యంత ప్రమాదకర పరిస్థితులలో జీవనం సాగిస్తున్న ప్రజలకు ఎందుకు పునరావాసం కల్పించలేదో సమాధానం చెప్పాల్సిన బాధ్యత గత ప్రభుత్వ పాలకులపై, అధికారులపై ఉంది. కనీసం ఈ ప్రభుత్వంలోనైనా ఈ నిరుపేద కుటుంబాలకు సురక్షిత ప్రాతంలో పునరావాసం కల్పించి, ఆ ఆక్రమణలు తొలిగిస్తే, నూతన వంతెన నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసే అవకాశం ఉంటుంది. అభివృద్దే ప్రధాన అజెండాగా ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలోకి దిగిన పొంగూరు నారాయణ గెలవడం, మరీ ముఖ్యంగా మంత్రివర్గంలో పట్టణాభివృద్ధి శాఖను కేటాయించడం, ఈ నగర ప్రజల్లో నూతన వంతెన నిర్మాణం పై ఆశలు చిగురించాయి.

ఉచిత ఇసుక విధానం తో ఊపందుకున్న బ్రిడ్జి నిర్మాణం పనులు :

గత నాలుగు నెలలుగా ఎన్నికల కోడ్ కారణంగా ఇసుక సేకరణ, రవాణా విషయాలలో ఆంక్షల కారణంగా బ్రిడ్జి నిర్మాణం మందగించింది. ఎన్నికల కోడ్ తొలగిపోయింది. కొత్త ప్రభుత్వం ఏర్పాటు కావడం, మరీ ముఖ్యం గా ఈ ప్రభుత్వం ఉచిత ఇసుక విధానాన్ని తీసుకొచ్చింది. ఇసుక లభ్యత లో అడ్డంకులు తొలగిపోయి వంతెన నిర్మాణం వేగవంతమైంది.

సర్వం సిద్ధం ఆక్రమణలే అడ్డంకి:ప్రాజెక్ట్ మేనేజర్

బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేయడానికి అన్ని వనరులు సిద్ధం చేసుకున్నాం. కేవలం ఆక్రమణలు తొలిగించి నిర్మాణ స్థలాన్ని స్వాధీన పరిస్తే, ఆర్నెల్లలోనే ప్రాజెక్ట్ పూర్తిచేసి ఈ నూతన వంతెనను నగర ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రాగలమని నిర్మాణ సంస్థలు ధీమా వ్యక్తం చేశాయి.

నూతన వంతెన నిర్మాణంలో భాగంగా బాధిత కుటుంబాల కథనం మేరకు:

బాధిత కుటుంబాలు అందరూ 50 సంవత్సరాలు పైబడి జీవనం సాగిస్తున్నారు. బాధిత కుటుంబాల్లో కొందరైన మేడపాటి రాజేశ్వర రెడ్డి 4 లక్షల రూపాయలు, షేక్ జాహిద 10 లక్షలు చెప్పి 5,80,000 రూపాయలు ఇచ్చినట్లుగా చెప్పారు. షేక్ అహ్మద్ అను వికలాంగుడికి పదిలక్ష రూపాయలు నష్టపరిహారం చెల్లించి ఎటువంటి పునరావాసం కల్పించలేదని చెప్పారు. షేక్ సయ్యద్ , షేక్ యారబ్ భాషా, షేక్ హుస్నా వీళ్లకు ఎటువంటి నష్ట పరిహారం గానీ, పునరావాసం గానీ కల్పించకుండా ఇల్లు ఖాళీ చేయాలని కార్పొరేటర్ ఓజిలి రవిచంద్ర చెప్పారని తెలిపారు. బాధిత కుటుంబాలకు పునరావాసం కల్పించే అంతవరకు బాడుగ తానే కడుతానని బాడుగ ఇల్లు చూసుకోమని భరోసా ఇచ్చి ఇప్పుడు పట్టించుకోవడంలేదని చెప్పారు. షేక్ దిల్షాద్ వితంతు వృద్ధురాలి ఇల్లును ఉన్న పళంగా ఖాళీ చేయించి తనకు ఎటువంటి పునరావాసం కానీ, ధన సహాయం కానీ చేయలేదని వాపోయింది. బాధిత కుటుంబాలు అన్ని 50 సంవత్సరాల పైబడి ఉన్న వారి కావడంతో ఉన్న పళంగా ఖాళీ చేయడంతో ఎక్కడికి వెళ్లాలో తెలియని స్థితిలో ఉన్నామని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పి.నారాయణ బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని భరోసా ఇవ్వడంతో ఓట్లు వేసి గెలిపించుకున్నామని చెప్పారు. పి నారాయణ ఎమ్మెల్యేగా గెలవడం, మంత్రివర్గంలో పురపాలక శాఖకు మంత్రిగా ఎన్నిక కావడంపై హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. మంత్రి నారాయణ సహాయార్థం బాధిత కుటుంబాలు ఎదురు చూస్తున్నాయని తెలిపారు.

3,4 తేదీల్లో వాయనాడ్ విపత్తు బాధితులకు విరాళాల సేకరణ

ప్రజాశక్తి-నెల్లూరు: కేరళ వాయనాడ్ విపత్తు బాధితులను ఆదుకోవాలని ఈనెల 3,4 తేదీల్లో సిపిఎం ఆధ్వర్యంలో విరాళాలు విరివిగా సేకరించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మూలం రమేష్ శుక్రవారం పిలుపునిచ్చారు.జిల్లాలోని ప్రతి మండలాల్లో కార్యదర్శులు విరివిగా విరాళాలు సేకరించాలని కోరారు. విరాళాల సేకరణలో ప్రజాసంఘాలు, రైతు సంఘాల నాయకులు పాల్గొని వాయనాడ్ బాధితులను ఆదుకోవాలని కోరారు.

నేడు హెచ్.టి.వినియోగదారుల సదస్సు

ప్రజాశక్తి-నెల్లూరు: విద్యుత్ భవన్ లో నేటి ఉదయం 11 గంటల నుంచి స్కాడా భవనంలో జిల్లాలోని హెటి వినియోగదారుల సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎస్.ఇ వి.విజయన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సమావేశానికి జిల్లాలోని హెచ్.టి.వినియోగదారులు అందరు పాల్గొని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలని పిలుపు నిచ్చారు. హెచ్.టి.వినియోగదారులకు విద్యుత్ బిల్లులపై ఏవైనా సమస్యలున్న సరఫరా లో ఏవైనా సమస్యలు ఉన్న తెలియచేయవచ్చని తెలిపారు. మీ సలహాలు, సూచనలు పరిగణనలోకి తీసుకుంటామని తెలిపారు

తల్లిపాలు బిడ్డకు అమృతం

ప్రజాశక్తి-వలేటివారిపాలెం

తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సునీత తెలిపారు. మండలంలోని మాలకొండ అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా తల్లిపాల ఆవశ్యకతపై గ్రామంలోని పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం తల్లిపాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ సునీత మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు మొదటి ఆహారమని సూచించారు.కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త పార్వతి, ఎంపీపీ, స్కూల్ హెచ్‌ఎం వజ్రమ్మ, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రజాశక్తి-నెల్లూరు: నగరంలోని 33/11 కె.వి. డి.ఎస్.ఆర్. సబ్ స్టేషన్ పరిధిలోని 11 కె.వి. గౌతమి నగర్ ఫీడర్ నందు చెట్లకొమ్మల తొలగింపు కారణంగా నేతాజీ నగర్ 1 వ వీధి నుండి 7 వ వీధి వరకు ఉదయం 8:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆశాఖ అధికారులు ఒక ప్రకటన విడుదల చేశారు. వినియోగదారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని,అత్యవసర విభాగం వారు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

వాహన మిత్ర పథకాన్ని లైసెన్స్ ఆధారంగా అమలు చేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు

రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికులకు బ్యాడ్జితో సంబంధం లేకుండా లైసెన్స్ ని పరిగణలోకి తీసుకొని వాహన మిత్ర పథకాన్ని అమలు చేయాలని సిఐటియు నగర కార్యదర్శి జి.నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. వాహన మిత్ర పథకం బ్యాడ్జీలతో సంబంధం లేకుండా లైసెన్సు ఉన్న ప్రతి డ్రైవర్ కి వర్తింప చేయాలని కోరుతూ నగరంలో సిఐటియు నగర కమిటీ ఆధ్వర్యంలో ఆటో కార్మికులు భారీ ప్రదర్శన చేపట్టారు. శుక్రవారం నవాబ్ పేట లోని జలకన్య బొమ్మ వద్ద నుంచి ఏబీఎం కాంపౌండ్ వరకు ఆటో కార్మికులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల మెడకు ఉరితాడుగా మారనున్న క్రిమినల్ హిట్ అండ్ రన్ చట్టం 106 (1అండ్2) తో పాటు ఆటో కార్మికులపై అధిక పెనాల్టీలు వేసే జీఓ నెంబర్ 21ని వెంటనే రద్దు చేయాలని, ఆటో డ్రైవర్ల కోసం ప్రత్యేకంగా సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కష్టజీవుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రానున్న కాలంలో పోరాటాలు రూపొందించేందుకు 2024 ఆగస్టు 16,17,18 తేదీలలో నగరంలో ప్రతిష్టాత్మకంగా జరగబోతున్న సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేసేందుకు నగర ప్రజలు కార్మికులు అందరూ సహకరించాలని కోరారు. ఆగస్టు 16వ తేదీ శుక్రవారం సాయంత్రం 3-30 గంటలకు ఏబీఎం కాంపౌండ్ వద్ద నుండి నర్తకి సెంటర్ వరకు జరుగు భారీ ర్యాలీ, అనంతరం 4.30 గంటలకు నర్తకి సెంటర్లో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కార్మికులు, ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆటో కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కె. సురేష్ నగర కార్యదర్శి పి. మురళి సిఐటియు నగర ఆఫీస్ బ్యారర్స్ బి రాంబాబు, నాయకులు డివైఎఫ్ఐ నగర కార్యదర్శి బి నరసింహ, ఆటో కార్మిక సంఘం నాయకులు నివాస్, రాజా, నాగేశ్వర రావు, దయాసాగర్, వాసు, సిఐటియు నెల్లూరు నగర నాయకులు అంకయ్య, సుబ్బారెడ్డి, రమేష్, చంగయ్య తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

అధికారులతో ఎంఎల్ఎ సమీక్ష

ప్రజాశక్తి-నెల్లూరు: నగరంలోని ఆర్ అండ్‌బి అతిథి గృహంలో ఆర్.డబ్ల్యూ.ఎస్, ఇరిగేషన్ అధికారులతో కలిసి అదాని కృష్ణపట్నం పోర్టుతో పాటు పామాయిల్ ఫ్యాక్టరీల ప్రతినిధులతో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. శుక్రవారం నిర్వహించిన ఈ సమావేశంలో సర్వేపల్లి రిజర్వాయర్ నుంచి పోర్టు, పామాయిల్ ఫ్యాక్టరీలకు గతంలో జరిగిన నీటి కేటాయింపులపై సుదీర్ఘ చర్చ నిర్వహించారు. అదే విధంగా పరిశ్రమలకు అవసరమైన నీటిని తరలించేందుకు చేపట్టాల్సిన పైపులైను నిర్మాణంపై సమీక్ష జరిపారు. అనంతరం ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులతో ప్రత్యేకంగా సమావేశమై జల్ జీవన్ మిషన్ పనుల పురోగతిపై సమీక్ష చేపట్టారు. పొదలకూరులోని చిట్టేపల్లి తిప్ప వద్ద గత టీడీపీ ప్రభుత్వ హయాంలో నిర్మించిన మెగా వాటర్ ప్లాంటును వినియోగంలోకి తేవడం వంటి అంశాలపై ఈ సమావేశంలో అధికారులతో చర్చించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఉద్దేశపూర్వకంగా మూలనపెట్టడంతో శిథిలావస్థకు చేరిన ప్లాంటు, డిస్ట్రిబ్యూటరీ యూనిట్లు, ట్యాంకర్లను ప్రజలకు అందుబాటులోకి తెచ్చే సాధ్యాసాధ్యాలను పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

6న ప్రత్యేక విద్యుత్ అదాలత్

ప్రజాశక్తి-నెల్లూరు

ఈ నెల 6వ తేదీన పొదలకూరు లో ప్రత్యేక విద్యుత్ అదాలత్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రూరల్ ప్రాంత ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఏ. సోమశేఖర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రూరల్స్ డివిజన్ పరిధిలోని పొదలకూరు, ముత్తుకూరు, నెల్లూరు రూరల్స్ సబ్ డివిజన్ విద్యుత్ వినియోగదారుల సౌకర్యార్థం విద్యుత్ సమస్యల పరిష్కారం పై ప్రత్యేక విద్యుత్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పొదలకూరు, రాపూరు రోడ్డు ప్రాంతంలో ఉన్న విద్యుత్తు సబ్‌స్టేషన్‌లో కన్స్యూమర్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ ఫోరం (సి.జి.ఆర్.ఎఫ్) వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ అదాలత్ లో సి.జి.ఆర్.ఎఫ్. చైర్ పర్సన్ వి. శ్రీనివాస ఆంజనేయ మూర్తి , ఆర్థిక సభ్యులు కె. రామ మోహన్ రావు, సాంకేతిక సభ్యులు ఎస్.ఎల్. అంజనీ కుమార్ , స్వతంత్ర సభ్యులు జి.ఈశ్వరమ్మ , డిస్కం అధికారులు జిల్లా సూపరింటెండింగ్ ఇంజినీర్ వి.విజయన్ హాజరు కానున్నారన్నారు. ఈ అదాలత్ కార్యక్రమానికి వినియోగదారులు హాజరై తమ విద్యుత్ సమస్యలపై వ్రాత పూర్వక ఫిర్యాదు ద్వారా తెలియపరచి వారి సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు.

పొలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

పచ్చి రొట్ట సాగు చేయాలి

ప్రజాశక్తి-కందుకూరు

గుంటూరు టొబాకో బోర్డు మేనేజర్ విస్తరణ దామోదర్ , రీజినల్ మేనేజర్ లక్ష్మణ రావు తో కలిసి కందుకూరు-2 వేలం కేంద్రాన్ని శుక్రవారం సందర్శించారు. ఇందులో భాగంగా వారు వలేటి వారి పాలెం గ్రామం సాగు చేసిన పచ్చి రొట్ట పైరును పరిశీలించారు. రైతులతో వారు మాట్లాడుతూ ప్రతి రైతు విధిగా పచ్చి రొట్ట పైరును సాగు చేయాలని దీని వలన నేల సారవంతం అవుతుందని తెలిపారు. అంతే కాకుండా మంచి నాణ్యమైన పొగాకు పండు తుందన్నారు. ఇంకా ప్రతి రైతు విధిగా 10 మొక్కలు పెంచి పర్యావరణ పరిర్షణకు పాటు పడాలని తెలిపారు. తర్వాత రీజినల్ మేనేజర్ లక్ష్మణ రావు మాట్లాడుతూ రైతు సోదరులు తమ పొగాకును పొగాకు బోర్డు లోనే అమ్ముకోవాలని తెలిపారు. వేలం కేంద్రం వెలుపల పొగాకు కొనుగోళ్ళు, అమ్మకాలు చట్ట ప్రకారం నేరం అని తెలిపారు. అంతేకాకుండా అనధికార బారన్ ల నిర్మాణం చట్ట ప్రకారం నేరం అని తెలిపారు. పొగాకు బేల్లు బోర్డుకు తెచ్చేముందు ఒకసారి సారి చూసుకోవాలని , ముందు రోజు మార్కెట్ చూసుకుని దాని ప్రకారం పొగాకు తెచ్చుకోవాలన్నారు. కార్యక్రమంలో వేలం నిర్వహణ అధికారి శ్రీ రాజగోపాల్ రెడ్డి మరియు సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

అబ్దుల్ అజీజ్ ను కలిసిన మోషే

ప్రజాశక్తి-కందుకూరు

నెల్లూరు కార్పొరేషన్ మాజీ మేయర్ , నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్ ను నెల్లూరు నగరంలోని హరినాధపురంలో గల క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి ప్రభుత్వం తరఫున ఇచ్చే నామినేటెడ్ పదవులలో ప్రాధాన్యత కల్పించాలని కోరినట్లు నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే తెలిపారు. స్పందించిన అబ్దుల్ అజీజ్ తెలుగుదేశం పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీకి అండగా నిలిచిన వారికి పార్టీ పదవులలో , ప్రభుత్వ నామినేటెడ్ పదవులలో ప్రాధాన్యత ఉండేలా చూస్తామని భరోసా కల్పించినట్లు మోషే మీడియాకు సమాచారం ఇచ్చారు.



మాట్లాడుతున్న జిల్లా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సురేంద్ర బాబు

2027నాటికి 'కుష్టు' రహిత దేశమే లక్ష్యం

ప్రజాశక్తి-కందుకూరు

ఈనెల 2తేదీ నుంచి 18 వరకు జరిగే లెప్రసిక్ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ సర్వే కార్యక్రమంలో భాగంగా నెల్లూరు జిల్లా న్యూక్లియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సురేంద్రబాబు శుక్రవారం మాచవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా సురేంద్ర బాబు మాట్లాడుతూ ఎవరికైనా పాలిపోయిన రంగు లేదా స్పర్శ లేని మచ్చలు ఉన్నవారిని , అలాగే చెమటలేని పొడిబారిన మచ్చలు గల వారిని గ్రామాలలో ఆశా కార్యకర్తలు వెంటనే గుర్తించి సంబంధిత సూపర్వైజర్లకు లేదా వైద్యాధికారులకు తెలియజేయాలని తెలిపారు . ప్రతి సంవత్సరం జరిగే ఎల్సిడిసి ఏ సి డి ఆర్ ఎస్ సర్వేల ద్వారా కుష్టు వ్యాధిగ్రస్తుల అనుమానిత గల వారిని గుర్తించి 2027 సంవత్సరం నాటికి కుష్టి వ్యాధి రహిత దేశంగా భారతదేశాన్ని నిలబెట్టాలని ఆయన సిబ్బందికి సూచించారు . కుష్టు వ్యాధిని ప్రాథమిక దశలోని గుర్తించినచో అంగవైకల్యం నుండి కాపాడవచ్చునని తెలిపారు , ఈ సర్వే సంతృప్తిగా ఉందని వ్యక్తం చేశారు .మాచవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సుమారుగా 100 కేసులు పైబడి అనుమానిత కేసులు గుర్తించి అందులో రెండు పీబీ కేసులను కన్ఫర్మ్ చేసి చికిత్స కూడా ప్రారంభిస్తామని కందుకూరు మండలం వైద్యాధికారిణి డాక్టర్ ఎస్ డి జువేరియా భాను తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ డి. నరసింహులు ఫిజియోథెరపిస్టు , కే. వెంకటేశ్వరరావు డిపిఎమ్ఓ , పిహెచ్ఎన్ వరలక్ష్మి , హెల్త్ సూపర్వైజర్ యం. శ్రీనివాసరావు ల్యాబ్ టెక్నీషియన్ షేక్ ఫరూక్ అబ్దుల్లా , ఫార్మసిస్ట్ డి. విష్ణు తేజ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా "సన్నారెడ్డి" జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

టిడిపి మండల అధ్యక్షులు సన్నారెడ్డి సురే ష్ రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం అత్యంత ఘనంగా జరిగాయి. సురేష్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్క రించుకొని మండలంలోని వరకవిపూడి లో తెలుగుతమ్ముళ్ళ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు సురేష్ రెడ్డి స్వగృహంలో కేక్ కట్ చేసి తమ సంతోషాన్ని చాటుకున్నారు. సురేష్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సురేష్ రెడ్డి ఆయురారోగ్యాలతో నిండూ నూరేళ్ల జీవించాలని కోరుకున్నారు. అంతేకా కుండా ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని అభిమా నులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సురేష్ రెడ్డికి శా లువా కప్పి ఘనంగా సన్మానించారు. బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ ఎన్నికలలో మండలం లో తె లుగుదేశం పార్టీకి భారీ మెజారిటీ వచ్చేందుకు త నవంతు కృషి చేసి తమ నాయకులు మాజీ మంత్రి సో మిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి విజయంలో కీలక పాత్ర పో షించిన సురేష్ రెడ్డిని కార్యకర్తలు, నాయకులు ప్రత్యేకం గా అభినందించారు. తనకు జన్మదిన శుభాకాంక్షలు తె లిపిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు సురేష్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

పుష్పగుచ్ఛం అందజేస్తున్న దృశ్యం

ఆరు ఇసుక ట్రాక్టర్లు, జెసిబి సీజ్

ప్రజాశక్తి -గుడ్లూరు

ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న ఆరు ఇసుక లోడు ట్రాక్టర్లను ఒక జెసి బి వాహనాన్ని గుడ్లూరు పోలీసులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. గుడ్లూరు మండలం పూలేటిపల్లి దగ్గర మన్నేరు లో ఉన్న ఇసుకను వివి పాలెం మండలానికి చెందిన కొందరు ఇసుక అక్రమంగా తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో స్థానిక పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మన్నేరులో నుంచి ఇసుక లోడ్ చేసుకుని తరలిస్తూ ఉండగా ఆరు ఇసుక ట్రాక్టర్ల ని ఒక జెసిబి ని స్వాధీనం చేసుకుని గుడ్లూరు పోలీస్ స్టేషన్ దగ్గర ఉంచారు. ఇసుక అక్రమ రవాణాపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

తల్లి పాలు బిడ్డకు శ్రేష్టం

ప్రజాశక్తి-నెల్లూరు

తల్లిపాలు బిడ్డకు శ్రేష్ఠమని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ లక్ష్మి రాజ్యం పేర్కొన్నారు. తల్లిపాలు వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం నెల్లూరు అర్బన్ ప్రాజెక్టు పరిధిలోని వెంకటేశ్వరపురం సెక్టార్, భర్మశాలగుంట – 3లో తల్లిపాలు వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లి ముర్రపాలు బిడ్డకు శ్రేష్టమని, ప్రతి బిడ్డకు తప్పనిసరిగా రెండు సంవత్సరాల పాటు తల్లిపాలు అందించాలని సూచించారు. తల్లి ప్రసవం సమయంలో ఎంతో బలహీన పడుతుందని అందుకని తల్లి పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. తల్లి గర్భవతి అయినప్పటి నుండి తగు జాగ్రత్తలు తీసుకుంటూ కాన్పు అయ్యేంతవరకు వైద్య సలహాలు తప్పనిసరిగా తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అంగనవాడి టీచర్లు మాధవి, మాధవి లత,శ్యామల, రాధమ్మ, అరుణకుమారి,శైలజ,మల్లెమ్మ, ఫాతిమా,స్పందన, పరిమళ కుమారి, వాణి, ఏఎన్ఎం లు మస్తానమ్మ,సుబ్బమ్మ ఆశ వర్కర్లు సుజాత,వెంకటరమణమ్మ, సునీత, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు

మంత్రిని కలిసిన నగర ఏఈ

ప్రజాశక్తి-నెల్లూరు

నగర ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ గా నూతన బాధ్యతలు స్వీకరించిన ఎం. శ్రీధర్ శుక్రవారం మర్యాదపూర్వకంగా మున్సిపల్ శాఖ మాత్యులు పొంగూరు నారాయణని వారి నివాసంలో, రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని, రూరల్ నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ కోటంరెడ్డి గిరిధర్ రెడ్డిని రూరల్ పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యం

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లా పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ వారి సమస్యల పరిష్కారం శుక్రవారం ఎస్పి కార్యాలయంలో "పోలీస్ వెల్ఫేర్ డే" (గ్రీవెన్స్ డే) ను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్పి జి.కృష్ణకాంత్ మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లు , ఆయా విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ సిబ్బంది మొత్తం 62 మంది పోలీసులు వారి యొక్క సమస్యల గురించి(ట్రాన్సఫర్స్, రిక్వెస్టు, మెడికల్ సమస్యలు, సస్పెన్షన్ నుండి విధులకు) తదితర సమస్యలను తన దృష్టికి తీసుకోచ్చారన్నారు. సిబ్బంది సమస్యలపై తగిన పరిష్కారం చూపుతానని సిబ్బందికి భరోసా ఇచ్చామన్నారు.అనంతరం ఆయా ఫిర్యాదులపై సంబంధిత జిల్లా పోలీస్ కార్యాలయ(డిపివో) అధికారులతో ఎస్పి మాట్లాడి, ఆ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించామన్నారు. సిబ్బంది యొక్క సంక్షేమంలో భాగంగా ప్రతి శుక్రవారం నిర్వహించే పోలీస్ వెల్ఫేర్ డే కార్యక్రమంలో సిబ్బంది వారి సమస్యలను తనకు నిర్భయంగా తెలియజేసు కోవచ్చని, సిబ్బంది సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించి గ్రీవెన్స్ డే ను ప్రతి వారం నిర్వహిస్తున్నామని తెలిపారు.

జీఓనెంబర్ 77ను రద్దు చేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు

విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం చొరవ చూపాలని జీఓ నెంబర్ 77 రద్దు చేయాలని ఆంధ్ర విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మల్లవరపు అశోక్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా జర్నలిస్ట్ భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం తీసుకు వచ్చినటువంటి జీవో నెంబర్ 77 వలన రాష్ట్రంలో ఉన్న పీజీ విద్యార్థుల పట్ల గుదిబండగా మారిందన్నారు. ఈ జీవో నెంబర్ 77 రద్దుచేసి పీజీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ అందిస్తామని ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఈ హామీని ఈ 2024 - 25 విద్యా సంవత్సరం నుండే అందించాలని, అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలన్నారు. విద్యాహక్కు చట్టాన్ని ప్రభుత్వ నిబంధన వ్యతిరేకంగా కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలు చేస్తున్న ఫీజుల దోపిడీ పుస్తకాల దందాన్ని విద్యాశాఖ అధికారి చర్యలు తీసుకోకపోవడం అలాంటి విద్యాశాఖ అధికారుల సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. రూస కేంద్ర నిధులతో ప్రతి నియోజకవర్గంలో మోడల్ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్రంలో ఉన్నటువంటి సాంఘిక సంక్షేమ వసతి గహాలల్లో మౌలిక సదుపాయాల కల్పించి పక్క భవనాలు ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్రం లో ఉండే యూనివర్శిటీ లలో రాజకీయాలకు తావు లేకుండా అత్యాధునిక సాంకేతిక విద్యను అందించాలని రాష్ట్ర అభివద్ధిలో విద్యార్థులను, యువతను భాగస్వామ్యం చేసి టెక్నాలజీ పరంగా, పారిశ్రామిక పరంగా ముందుకు తీసుకుపోవడం కోసం ఈ రాష్ట్ర ప్రభుత్వం కషి చేయాలన్నారు. విద్యార్థి సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమిస్తామని హెచ్చరించారు. అదే విధంగా జిల్లా కార్యదర్శి మహంత్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా లో ప్రభుత్వ వసతి గహాలలో పరిస్థితి మరి దయనియంగా మారిందని, అలాంటి వసతి గహాలల్లో బిక్కు బుక్కుమంటూ ఉన్నారు అని వెంటనే ప్రభుత్వ వసతి గహాల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు తేజ, సోషల్ మీడియా కన్వీనర్ వినయ్, రాష్ట్ర నాయకులు గోపి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు

ఎన్ఆర్ఐలు జన్మభూమి రుణం తీర్చుకోవాలి

ప్రజాశక్తి-నెల్లూరు

టిడిపి ప్రభుత్వ పాలనలో నిర్వహిస్తున్న పలు అభివృద్ధి పనులు అంతం కాదు.. ఆరంభం అన్న చందంగా చేస్తామని, జిల్లాలో పుట్టి దేశ విదేశాలల్లో ఆర్థికంగా స్థిరపడిన ఎన్ఆర్ఐలు తమ ప్రాంతాల అభివృద్ధికి తోడ్పాటునం దించి రుణం తీర్చుకోవాలని రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పిలుపు నిచ్చారు. శుక్రవారం ఆయన రూరల్ నియోజకవర్గ పరిధిలోని 24వ డివిజన్, కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డు లో సుమారు రూ. 50 లక్షల నిధులతో సి.సి. రోడ్లు , కల్వర్టు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ కూకటిపల్లి హౌసింగ్ బోర్డు తరువాత అతిపెద్ద కాలనీ కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డు కాలనీ. ఈ కాలనీ లో మౌలిక వసతులకల్పనకోసం తన శక్తి మేరకు కషి చేస్తామన్నారు. ఈ ప్రాంతంలో అభివృద్ధి పనుల ప్రారంబోత్సవానికి పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడి ఆహ్వానిస్తామని, ఈ డివిజన్ ను ఎన్నికల ముందు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దత్తత తీసుకున్నారని గుర్తు చేశారు.ఈ క్రమంలోనే మరి కొన్ని ఎంపి నిధులను కేటాయించి అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఆరవ శాంతి, తెలుగుదేశం పార్టీ 24వ డివిజన్ ఇన్‌ఛార్జి ఆరవ శ్రీనివాసులు. క్లస్టర్ ఇన్‌ఛార్జ్ కనపర్తి గంగాధర్, కుళ్లూరు రాఘవేంద్ర రావు, హృదయ్ కుమార్, వేల్పుల అజయ్, వెంకట శేషయ్య, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

పలుచోట్ల తల్లిపాల వారోత్సవాలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మండలంలోని వాసిలి సెక్టార్ బోయల చిరివెళ్ల ఎస్సి అంగన్‌వాడీ కేంద్రం ప్రాంగణంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిడిపిఒ పి.సునీత కార్యక్రమానికి హాజరయ్యారు. పాఠశాల హెచ్‌ఎం కళావతి మాట్లాడుతూ తల్లిపాలు తాగించడం వల్ల కలిగే లాభాలు తల్లిపాలు అమృతం అని తెలియజేశారు. సూపర్‌వైజర్ కేశవ నారాయణమ్మ, ఎఎన్ఎం లీలావతి, ఎంఎస్ కె జ్యోతి, హెల్త్ సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది శ్రీదేవి, కృష్ణకుమారి, దేవసేన, దొరసానమ్మ, తల్లులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వింజమూరు : మండల పరిధిలోని ఊటుకూరు పల్లిపాలెం గ్రామంలో శుక్రవారం అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రమణి, అంగన్‌వాడీ టీచర్ల ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ రమణి మాట్లాడారు. అంగన్‌వాడీ టీచర్లు ఆయమ్మలు పిల్లల తల్లులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : ముసునూరులోని ఎస్‌సి కాలనీలో కావలి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి సౌజన్య ఆధ్వర్యంలో జరిగిన తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. కార్యక్రమంలో లోక్‌అదాలత్ సభ్యులు ఎం.మాలకొండారెడ్డి, ఎఎన్ఎం విజయలక్ష్మి, ఉపాధ్యాయులు రాధాకుమారి, అంగన్‌వాడీ టీచర్లు రమాదేవి, దీనమ్మ, సుకన్య, సునీత, శివలీల, సుశీల, బాలింతలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం మండలంలోని రేవూరు సెక్టార్ పరిధిలోని ఆమని చిరివెళ్ల, కొత్తూర్, వడ్డిపాలెం గ్రామాలలోని అంగన్‌వాడీ కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఒ వర్షాపతి కాకూరు నాగమణి పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ప్రసన, మల్లెమ్మ, సునీత, మహబూబ్ జాన్, ప్రభావతి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : వరిగొండ పిహెచ్‌సి వైద్యాధికారులు డాక్టర్ రాధిక ఆధ్వర్యంలో శుక్రవారం వరిగొండ పంచాయతీ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రలలో తల్లిపాల వారోత్సవాలు జరిగాయి. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పి.రంగమ్మ పర్యవేక్షణలో జరిగిన ఈ వారోత్సవాలకు ముఖ్య అతిథులుగా ఎంపిడిఒ బాలాజీ, డాక్టర్ రాధిక, డాక్టర్ సింధులు హాజరయ్యారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తులు సునీత, వత్సల త్మ, పుష్పలత, భవాని, షాస్జ్, భార్గ వి, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌టిసి డిపోలో ఆర్‌ఎం పరిశీలన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు ఆర్‌టిసి డిపోలో శుక్రవారం జిల్లా ఆర్‌టిసి రీజినల్ మేనేజర్ జి.విజయరత్నం సందర్శించారు. ఈ సందర్భంగా వారిని డిపో మేనేజర్ కరీమున్నీసా అసిస్టెంట్ మేనేజర్ కల్పన ఆర్‌టిసి ఉద్యోగులు కలిసి స్వాగతం పలికి సత్కరించారు. అనంతరం డిపో మేనేజర్‌తో కలిసి డిపో పరిసర ప్రాంతాలను, గ్యారేజ్‌ను సందర్శించారు. వాహనాలను వాహన నిర్వహణ తీరును డిపో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ జిల్లా పరిధిలోని 7 డిపోలను పూర్తిగా పరిశీలించి డిపోల పరిధిలో కావాల్సిన అవసరాలను వాహనాల పనితీరును గుర్తించి ప్రభుత్వం ద్వారా సమస్యలను పరిష్కరిస్తా మని తెలిపారు. ఇటీవల ఆత్మకూరు నియోజవర్గంలో మర్రిపాడు మండలం లోని కొన్ని గ్రామాల్లో స్థానిక మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సూచన లతో బస్సులు ఏర్పాటు చేశామని తెలిపారు. బస్సుల ఫిట్నెస్‌పై తాను ప్రత్యేక దృష్టి సారిస్తున్నానని ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా ఆర్‌టిసి ప్రయాణం క్షేమవంతంగా ఉండేలా పూర్తిస్థాయిలో చర్యలు చేపడతామని తెలిపారు. ఆత్మకూరు ఆర్‌టిసి డిపో పరిధిలో కావాల్సిన అవసరాలను ఆర్‌ఎంకు ఆత్మకూరు డిపో మేనేజర్ కరిమున్నీసా వివరించారు.

ప్రకృతి వ్యవసాయంపై రైతులకు శిక్షణ

మాట్లాడుతున్న మారుతిదేవి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : పట్టణంలోని మార్కెట్ కమిటీ ఆవరణంలో ఆత్మ వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై జిల్లా వనరుల కేంద్రం (డిఆర్‌సి) నెల్లూరు వ్యవసాయ అధికారులు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. డిఆర్‌సి మండల వ్యవసాయ అధికారి శైలజాకుమారి భూసార పరీక్షలకు అనుగుణంగా ఎరువు వాడకం విత్తన శుద్ధి ప్రాముఖ్యత సమతుల ఎరువుల వాడకం, పచ్చ రొట్టి వాడకం, కాలిబాటలు పలు పంటలలో వేపనూనె వాడకంలపై అవగాహన కల్పించారు. ఫిరోయానే ఎరలు వరిపంటల ద్వారా పురుగు ఉధృతిని గుర్తించాలన్నారు. వివిధ పంటలలో సుడోయోగాస్ లేదా ట్రైకోడెర్మాతో విత్తన శుద్ధి తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. ఏ శిక్షణా కార్యక్రమానికి డిఆర్‌సి సహాయ వ్యవసాయ సంచాలకులు మారుతీ దేవి ప్రకృతి వ్యవసాయంలో భాగంగా భూసార పరిరక్షణ పాటు 365 రోజులు పొలంలో పంట ఉండే విధంగా సాగు చేయాలన్నారు. ఘన జీవామృతం, ధ్రువ జీవమృతం తయారీ వివిధ పురుగు తెగుళ్ల రాకుండా వాడే కషాయాలను వివరించారు. ప్రకృతి వ్యవసాయం సాగు చేస్తున్న రైతులు వారి అనుభవాలను వివరించారు. కార్యక్రమానికి సహాయ వ్యవసాయ సంచాలకులు యువసేనమ్మ, మండల వ్యవసాయ అధికారి కిషోర్ బాబు, ఎపిసిఎన్ఎఫ్ మాస్టర్ ట్రైనర్ వెంకటలక్ష్మి, సిఆర్‌పి సుబ్బరాయుడు ఉన్నారు.

పారిశుధ్యంపై దృష్టి సారించాలి

ప్రజాశక్తి-అనంతసాగరం : వర్షాకాలం దృష్ట్యా గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని డిఎల్‌పిఒ డి.నారాయణ పేర్కొన్నారు. మండల కేంద్రమైన అనంతసాగరంలోని మండల అభివృద్ధి కార్యాలయంలో ఎంపిడిఒ తాజ్‌మస్రూర్ ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎల్‌పిఒ మాట్లాడుతూ గ్రామాల్లో నీటి ట్యాంకులను క్లోరినేషన్ చేయించాలని కార్యదర్శులకు ఆయన సూచించారు. మురుగునీరు నిల్వ లేకుండా చూడాలని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. మురికి కాలువ వద్ద పూడిక తీత పనులు చేపట్టి బ్లీచింగ్ చల్లించాలన్నారు. మండల పరిషత్ విస్తరణ అధికారి డి.రమేష్, పంచాయతీ కార్యదర్శులు, తదితరులున్నారు.

బళ్లారి రాఘవ జయంతి

ప్రజాశక్తి-ఉదయగిరి : ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం మేకపాటి గౌతమ్‌రెడ్డి వ్యవసాయ కళాశాలలో బళ్లారి రాఘవ 144వ జయంతిని కళాశాల అసోసియేట్ డీన్, డాక్టర్ జి.కృష్ణారెడ్డి ఘనంగా నిర్వహించారు. ముందుగా బళ్లారి రాఘవ వారి చిత్రపటానికి ఘనంగా పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన జీవిత చరిత్రను వివరించిన మొదటి సంవత్సరం విద్యార్థులను హేమలత, గోపి, రమ్య, ఎంయస్ క్ష్ణ, శివ గణేష్ లను అభినందించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డాక్టర్ జి.రమేష్, సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ గోపీకృష్ణ, డాక్టర్ పాల్, డాక్టర్ సునీత్, డాక్టర్ కిషన్ తేజ, విద్యార్థులు పాల్గొన్నారు.

అనాథ మహిళకు ఆదరణ

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు విఎస్ఆర్‌పేటలో చెత్తకుప్ప దగ్గర ఆకలితో అలమటిస్తూ నడవలేని రెండుకాళ్లు సహకరించని పరిస్థితిలో ఉన్న 30యేళ్ల మహిళ ఉన్న అనాథ మహిళ గురించి తెలుసుకున్న ముంగమూరు భవాని ఎమ్మెస్‌ఆర్ సౌస్తెటి ఆదరణ కేంద్రం డైరెక్టర్ డాక్టర్ కట్టెపల్లి సింహాద్రిరావు వెంటనే వెళ్లి ఆమెను పలుకరించగా అర్థంకాని భాష నడవలేని పరిస్థితిలో ఉన్న మహిళను ఆదరణ కేంద్రం తీసుకెళ్లి మహిళకు తన స్వయంగా వెంట్రుకలు కత్తిరించి మంచి దుస్తులు, భోజనం పెట్టి ఆదరించారు. ఈ సందర్భంగా డాక్టర్ కట్టెపల్లి సింహాద్రి రావు మాట్లాడుతూ ఎన్నోరోజులుగా ఆకలితో అలమటిస్తూ చెత్తకుప్పలే తన నివాసం అన్నట్లుగా ఉన్న మహిళను చేరదీసి ఆదరించామని తన రెండు కాళ్లు సహకరించక నడవలేక ఉన్నదని మంచి వైద్యం చేయించి మంచి మనిషిగా తయారు చేసి తనవారు ఎవరు అనే విషయాన్ని కనుక్కుంటామన్నారు. తనకు ఈ మహిళ గురించి సమాచారమిచ్చిన ఒక మహిళ జీవితాన్ని కాపాడుటకు అవకాశం కల్పించిన కాంగ్రెస్ సతీష్ నాయుడు కృతజ్ఞతలు తెలిపారు.

పొగాకు బేళ్లు కొనుగోలు

ప్రజాశక్తి-మర్రిపాడు : డిసిపల్లి పొగాకు వేలం కేంద్రానికి పలు గ్రామాలకు చెందిన రైతులు 745పొగాకు బేళ్లను వేలం కేంద్రానికి తీసుకురాగా, వీటిలో 697 పొగాకు బేళ్లను వేలం కొనుగోలు చేసినట్లు పొగాకు వేలం నిర్వాహణాధికారి రాజశేఖర్ తెలిపారు. 14మంది కంపెనీ వ్యాపారస్తులు పాల్గొన్నారన్నారు.

వరి పంట పరిశీలన

ప్రజాశక్తి-కోవూరు : కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయ కర్త డాక్టర్ జి.శివజ్యోతి ఆధ్వర్యంలో శాస్త్రవేత్తల బృందం కోవూరు మండలంలోని వివిధ గ్రామాలలో వరి పంటలను సందర్శించారు. వరి ప్రస్తుతం చిరు పొట్ట దశలో ఉందని రైతులు శాస్త్రవేత్తల సలహాలు పాటించాలని అన్నారు. డి.పి. డి. శివ నారాయణ రెడ్డి శాస్త్రవేత్త డాక్టర్ సుకీజ దేవి మాట్లాడుతూ కోవూరు పరిధిలోని వరి పంటలో ప్రధానంగా ఆకు ముడత పురుగును నివారణకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో డాక్టర్ డి.విజయకుమార్ నాయక్, కోవూరు ఎ.డి.ఎ. సుజాత, వ్యవసాయ అధికారి ఇందిరావతి, రైతులు పాల్గొన్నారు.

బాధితురాలికి టిడిపి నాయకుల పరామర్శ

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : మున్సిపాలిటీలోని 10వ వార్డులో ఒంటరిగా నివసిస్తున్న బుజ్జమ్మ అనే మహిళపై కుమార్ అనే వ్యక్తి దాడి చేసి అత్యాచారయత్నం చేసిన ఘటన నేపథ్యంలో టిడిపి బుచ్చి పట్టణ అధ్యక్షులు ఎం వి శేషయ్య, బీజా బాలకృష్ణ, విజయ మహేష్ తదితరులు బాధితురాలిని పరామర్శించారు. శుక్రవారం ఆ నిరుపేద మహిళ ఇంటికి వెళ్లి వారు.. బాధితురాలికి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ ప్రశాంతిరెడ్డి ఆదేశాలతో పోలీసుల ఉన్నతికి కేసు నమోదు చేశారు. నిందితుడికి కఠిన శిక్ష పడేలా చూడాలని ఆదేశాలు జారీ చేశారు.

మత్స్యకారుల సంక్షేమమే ధ్యేయం

ప్రజాశక్తి-బిట్రగుంట

మత్స్యకారుల సంక్షేమమే టిడిపి ధ్యేయమని మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బిసి జనార్ధన్ పేర్కొన్నారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ వద్ద నిలిచిపోయిన పనులు, పూర్తయిన పనులను దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డితో కలిసి పరిశీలించేందుకు మంత్రి శుక్రవారం జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ వద్దకు వెళ్లారు. మంత్రికి ఎంఎల్‌ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమానికి చంద్రబాబు ప్రభుత్వం ఎప్పుడూ కట్టుబడి పనిచేస్తుందన్నారు. 2014-19 ప్రభుత్వ హయాంలో మత్స్యకారుల సంక్షేమం కోసం చంద్రబాబు అనేక కార్యక్రమాలు, ప్రాజెక్టులు తెచ్చారని, వాటిలో జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ఒకటి అని, కృష్ణపట్నం పోర్టు నిర్మాణం పూర్తయితే ఆ ప్రాంతంలో [illegible] మత్స్యకారులు ఉపాధి కోల్పోతారనే ముందుచూపుతో చంద్రబాబు జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌కు శంకుస్థాపన చేశారన్నారు. 2019లో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం జువ్వలదిన్నె హార్బర్‌ను నిర్లక్ష్యం చేసిందని తెలిపారు. ఈ హార్బర్‌ను వేరొక ప్రాంతానికి మారుస్తామని చెప్పి మత్స్యకారులను మనోవేదనకు గురిచేశారన్నారు. 5యేళ్లపాటు పనులను ఎక్కడికక్కడ నిలిపేశారన్నారు. 2024లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన వెంటనే పెండింగ్ ప్రాజెక్టులపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టారని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో నిలిచిపోయిన పనులను పూర్తిచేసే సంబంధిత వర్గాలకు వాటిని అందించాలని ముఖ్యమంత్రి సూచించారు. రానున్న 3నెలల్లో పెండింగ్ పనులన్నింటినీ ఏ విధంగా పూర్తిచేయాలో కసరత్తు చేస్తామని తెలిపారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను అతి తక్కువ సమయంలోనే మత్స్యకారులకు కానుకగా అందించేందుకు ముఖ్యమంత్రి సంసిద్ధంగా ఉన్నారన్నారు. అనంతరం దేవదాయ, ధర్మాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం అభివృద్ధికి పూర్తిగా దూరమైందన్నారు. గత ఐదేళ్లలో ఒక్క ప్రాజెక్టును కూడా జగన్ పూర్తిచేయడానికి ఇష్టపడలేదని, జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ కొన్ని వేలమందికి జీవనాధారమని, దానిని కూడా జగన్ ప్రభుత్వం మంటగలిపేలా ప్రయత్నం చేసిందన్నారు. జిల్లాలో గతంలో చంద్రబాబు దగదర్తి విమానాశ్రయానికి శ్రీకారం చుట్టారని, దానిని కూడా జగన్మోహన్ రెడ్డి నిలిపివేశారన్నారు. జగన్మోహన్ రెడ్డి అభివృద్ధి కార్యక్రమాలను నిలిపేయడంపై తప్ప, పూర్తిచేయడంపై ఏనాడూ దృష్టి సారించలేదన్నారు. జిల్లాలో రామాయపట్నం పోర్టు, జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్, దగదర్తి విమానాశ్రయం, కృష్ణపట్నం పోర్టు వంటి అనేక గొప్ప ప్రాజెక్టులు ఉన్నాయని, జిల్లాకు 3 జాతీయ రహదారులు అనుసంధానమై ఉన్నాయి. ఈ ప్రాజెక్టులు పూర్తయితే నెల్లూరుజిల్లాకు అనేక పెట్టుబడులు వస్తాయన్నారు. దానివల్ల రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని, యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు వస్తాయని తెలిపారు. హార్బర్‌లో పెండింగ్‌లో ఉన్న పనులు, పూర్తయిన పనుల వివరాలన్నింటిపై కూలంకషంగా చర్చించారు. పెండింగ్ పనులు పూర్తి చేసేందుకు అవసరమైన వివరాలన్నింటిపై రిపోర్టు తయారు చేసి ఇవ్వాలని మంత్రులు అధికారులను ఆదేశించారు. ఫిషింగ్ హార్బర్‌కు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు సంబంధించి సత్వర చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి ఆదేశించారు. కార్యక్రమంలో అధ్యక్షులు నాగేశ్వరరావు ఆర్‌డిఒ శీనానాయక్, ఎస్ఐ భోజ్య, స్థానిక నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వివరాలను తెలియజేస్తున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

విమానాశ్రయ భూములు పరిశీలన

ప్రజాశక్తి-దగదర్తి : దామవరంలోని విమానాశ్రయ భూములను మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, బిసి జనార్ధన్‌రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం కోసం రెవెన్యూ అధికారులు 1370 ఎకరాల భూమిని రెవెన్యూ అధికారులు సేకరించారన్నారు. 2019లో టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శిలాఫలకాన్ని ఆవిష్కరించారని తెలిపారు. వైఎస్‌ఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన విమానాశ్రయం ఊసే లేకుండా పోయిందన్నారు. మళ్లీ టిడిపి ప్రభుత్వం అధికారంలో రావడంతో విమానాశ్రయం ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో పరిశీలించామన్నారు. వీలైనంత త్వరగా విమానాశ్రయం భూముల్లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్, ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి, ఐఅండ్ఐ సెక్రెటరీ కార్యదర్శి సురేష్ కుమార్, మారి టైమ్ బోర్డు సిఇసి ప్రవీణ్ ఆదిత్య, నాయకులు బీద రవిచంద్ర, అబ్దుల్ అజీజ్, తదితరులు పాల్గొన్నారు.

పరిశీలిస్తున్న మంత్రులు, ఎంఎల్‌ఎలు

2025 జూన్ నాటికి రామాయపట్నం పోర్టు పూర్తి

ప్రజాశక్తి-కందుకూరు

రామాయపట్నం పోర్టు పనులు 2025 జూన్ నాటికి పూర్తి చేసేందుకు కృషి చేస్తామని రాష్ట్ర మంత్రులు చెప్పారు. శుక్రవారం రామాయపట్నం పోర్ట్‌ను మంత్రులు బిసి జనార్ధన్ రెడ్డి, ఆనం రామనారాయణ రెడ్డి, కావలి, కందుకూరు ఎంఎల్‌ఎలు దగ్గుమాటి కృష్ణారెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావులు సందర్శించి పరిశీలించారు.రామాయపట్నం అభివద్ధి పనుల పురోగతి పై అధికారులతో మంత్రులు చర్చించారు. మంత్రి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ 2025 జూన్ లోగా రామాయపట్నం పోర్ట్ నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు కృషి చేస్తామన్నారు.2019లో సిఎం చంద్రబాబు నాయుడు రామాయపట్నం పోర్ట్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారని మంత్రి జనార్ధన్ రెడ్డి తెలిపారు. రూ.4929 కోట్ల వ్యయంతో పోర్ట్ నిర్మాణం చెపట్టగా ఇప్పటివరకు రూ.1300 కోట్లతో 51శాతం పనులు పూర్తయ్యాయని మంత్రి జనార్ధన్ రెడ్డి చెప్పారు. ప్రతి నెలా పోర్ట్ పనుల పురోగతి పై ప్రోగ్రెస్ రిపోర్ట్ అందించాలని అధికారులను మంత్రి జనార్ధన్ రెడ్డి అదేశించారు. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ రామాయపట్నం చరిత్రలో ఈరోజు మరపురాని రోజు అన్నారు. మంత్రి జనార్ధన్ రెడ్డి, ఎమ్మెల్యే లు, రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులు ఒకేరోజు జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్, దగదర్తి విమానాశ్రయం, రామాయపట్నం పోర్ట్ మేజర్ ప్రాజెక్టు లను పరిశీలించి సమీక్ష చేయడం శుభపరిణామని మంత్రి ఆనం అన్నారు.రానున్న ఐదేళ్లలో నెల్లూరు జిల్లా లో పెండింగ్ ప్రాజెక్టు లను పూర్తి చేయడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆనం రామనారయణ రెడ్డి చెప్పారు.రామాయపట్నం పోర్ట్ తో ప్రజలకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కలుగుతాయన్నారు.పోర్ట్ సమీప గ్రామాల్లో భూ సమస్యలు, నష్టపరిహారం మొదలైన సమస్యల పరిష్కారానికి కషి జరుగుతుందన్నారు.వీలైనంత త్వరగా పోర్ట్ నిర్మాణం పూర్తి చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.రామాయపట్నం పోర్ట్ అభివద్ధి పనులు పరిశీలించిన మంత్రులు జనార్ధనరెడ్డి,ఆనం రామ నారాయణరెడ్డితోపాటు కందుకూరు ఎంఎల్‌ఏ లు ఇంటూరి నాగేశ్వర రావు,కావలి ఎంయల్ఎ దగ్గుమాటి కష్ణారెడ్డి,కార్యదర్శి సురేష్కుమార్,జిల్లా కలెక్టర్ ఆనంద్, కందుకూరు సబ్ కలెక్టర్ విద్యాధరి,బీదా రవిచంద్ర,అబ్దుల్ అజీజ్ ,పోర్ట్ అధికారులు తదితరులున్నారు.

మోటారు పైపులు పరిశీలన

ప్రజాశక్తి-వలేటివారిపాలెం

గ్రామాలలోని ప్రజలకు నీటి సరఫరాలో అంతరాయం కలగనీయొద్దని గ్రామీణ నీటి సరఫరా విభాగం ఏఈ బి శిరీష సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. మండలంలోని కొండ సముద్రంలో నీటి సరఫరా పై వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో శిరీష గ్రామంలో పర్యటించారు. తొలుత గ్రామంలోని దళిత కాలనీలో నీటి సరఫరాలో కాలిపోయిన మోటార్లను ఆమె పరిశీలించారు. ఏఈ గ్రామానికి వచ్చే సమయానికే నీటి సరఫరాలో సమస్యలు తలెత్తకుండా ప్రత్యామ్నాయ పనులను సిబ్బంది చేపట్టారు. కాలిపోయిన మోటారు, నీటి సరఫరా పైపులను పరిశీలించిన ఏఈ చెడిపోయిన మోటార్ కు వెంటనే మరమ్మతులు చేయించాలని ఆదేశించారు. గ్రామంలో విద్యుత్ సక్రమంగా సరఫరా కాకపోవడం వల్ల కూడా తరచూ మోటార్లు కాలిపోతున్నట్లు ఏఈ దష్టికి తెచ్చారు. అనంతరం గ్రామంలోని డ్రెయినేజీ కాలువలను పరిశీలించారు. పనికిరాని చెత్తను గ్రామస్తులు ఎక్కడపడితే అక్కడ పడవేయడం వల్ల సైడు కాలువలో చెత్త పేరుకుపోయి మురుగునీరు సక్రమంగా సరఫరా కాకపోవడాన్ని గుర్తించారు. పంచాయతీ సిబ్బంది సైడు కాలువలలో పూడిక తీసినప్పటికీ సమస్యలు వస్తున్నందున ఇళ్లలో పనికిరాని చెత్తను చెత్తబుట్టలలో వేసేలా గ్రామస్తులకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం కొత్తూరులో సైడు కాలువలలో మురుగు నీరు తమ ఇళ్ల ముందుకు వస్తుందని కాలువను పూడ్చేసిన వారిని పిలిచి కౌన్సిలింగ్ ఇచ్చారు. సైడు కాలువలను పూడ్చేసి ప్రజలందరినీ ఇబ్బంది పెడుతున్న గహ యజమానికి పంచాయతీ కార్యదర్శి ద్వారా నోటీసు ఇవ్వాలని ఏఈ శిరీష సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం ఇంజినీరింగ్ సహాయకులు సిహెచ్ అశోక్ కుమార్, పంచాయతీ సిబ్బంది తాటిపర్తి బ్రహ్మయ్య ఉన్నారు.

టూరిజంగా అభివృద్ధి చేయాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : చెంచురామయ్య గండిపాలెం జలాశయాన్ని టూరిజంగా అభివృద్ధి చేయాలని ఎంఎల్ఎ కాకర్ల సురేష్‌ను టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మాజీ జెడ్‌పి చైర్మన్ పి.చెంచల బాబుయాదవ్ కోరారు. శుక్రవారం మండల పరిధిలోని పొన్నెబోయిన చెంచురామయ్య గండిపాలెం ప్రాజెక్టును సందర్శించిన సందర్భంగా ఎంఎల్ఎ కాకర్ల సురేష్‌కు ప్రాజెక్టు భౌగోళిక పరిస్థితులను ఆయకట్టును వివరించి మెట్ట ప్రాంతంలో రెండు పర్యాటక కేంద్రంగా ఈ జలాశయాన్ని అభివృద్ధి చేయాలని కోరారు.

సచివాలయ సిబ్బందికి ధన్యవాదాలు

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని 16 సచివాలయ పరిధిలోని ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ ఉదయం 6 నుంచి సాయంత్రం వరకు ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పంపిణీ చేశారని సచివాలయ సిబ్బందికి ఎంపిడిఒ తాజ్‌మస్రూర్ ధన్యవాదాలు తెలిపారు. 99శాతం పెన్షన్లు పంపిణీ పూర్తి చేశామని ఆయన తెలిపారు.

బీచ్ కబడ్డీ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

పముజుల శ్రీనివాసులు - మహాలక్ష్మి జ్ఞాపకార్థం 11వ రాష్ట్ర బీచ్ కబడ్డీ పోటీలను మండలంలోని ఎంకెఆర్ హైస్కూల్ ప్రాంగణంలో శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి యువనాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కమలాకర్ రెడ్డి మాట్లాడుతూ యువత క్రీడల వైపు మొగ్గు చూపాలన్నారు. ఎంతోవ్యయ ప్రయాసల కోర్చి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నా పముజుల రవి, దాసరి విజయ్‌కుమార్‌లను ఆయన అభినందించారు. ముఖ్యంగా క్రీడాకారులకు ప్రోత్సాహన్నిస్తూ, తమవంతు సాయంగా ఎన్నో క్రీడా పోటీలను ప్రారంభించి నిర్వహించిన దువ్వూరు కళ్యాణ్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం దాసరి విజయ్‌కుమార్ మాట్లాడుతూ తమకు అన్నివిధాలా అండగా ఉన్నా దువ్వూరు కళ్యాణ్ రెడ్డికి, క్రీడాపోటీలను నిర్వహిస్తున్న పముజుల రవికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఆంధ్ర కబడ్డీ అసోషియేషన్ ప్రధాన కార్యదర్శి యలమంచిలి శ్రీకాంత్, నెల్లూరు పార్లమెంటరీ కార్యనిర్వహక కార్యదర్శి చెంచు కిషోర్‌బాబు, జనదేన నాయకులు గుడి హరికుమార్ రెడ్డి, పవన్ రెడ్డి, మైనారిటీ నేత ఇంతియాజ్, కైలాసం శ్రీనివాసులురెడ్డి, కోవూరు సిఐ శ్రీనివాసులు, ఎస్ఐ వీరేంద్ర బాబు, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఎంఆర్‌పిఎస్ నాయకుల సంబరాలు

ప్రజాశక్తి-కలిగిరి

ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణమాదిగ నాయకత్వంలో ఎస్‌సి రిజర్వేషన్‌ల వర్గీకరణ సాధన కోసం గత 30యేళ్లుగా జరుగుతున్న పోరాట ఫలితంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ శుక్రవారం నాయకులు సంబరాలు నిర్వహించారు. అనంతరం ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం కేకు కటింగ్ చేసి, స్వీట్లు పంచి పెట్టారు. ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి, ఎంఎస్ఎఫ్, ఎంఇఎఫ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : గత 30యేళ్ల పోరాటానికి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు న్యాయం దక్కిందని ఎంఆర్‌పిఎస్ నియోజకవర్గ మాజీ కన్వీనర్ చేకూరి రవితేజ అన్నారు. సుప్రీంకోర్టు తీర్పును ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెంటనే వర్గీకరణ అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో టిడిపి ఎస్‌సిసెల్ మండల అధ్యక్షులు తాతపూడి లాభాన్, క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు చేవూరు సుకుమార్, లార్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధి నూనె ప్రసాద్, మాజీ ఎంపిటిసి నందిపాటి అరోన్, సర్పంచ్ కొండేపోగు దిలీప్‌కుమార్, ఎంఆర్‌పిఎస్ నాయకులు బక్క శ్రీను, గొల్లపల్లి ఇజ్రాయిల్, చేవూరి సునీల్, తదితర నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : ఎస్‌సి రిజర్వేషన్ విషయంలో సుప్రీంకోర్టు తీర్పు హర్షించదగ్గ విషయమని ఎస్‌సి, ఎస్‌టి, బిసి సేవా సమితి అధ్యక్షులు కాకి శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎబిఎమ్ కాంపౌండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు కుమార్, బకీరు జాషువా, నాయకులు ఆనందరావు, అశోక్‌కుమార్, బెజవాడ బాలగురయ్య, బిసి సంఘం నాయకులు రోశయ్య పాల్గొన్నారు.

కావలిలో...

ప్రజాశక్తి - కావలి : ఎస్.సి.రిజర్వేషన్లపై సుప్రీమ్ కోర్టు తీర్పుపై హర్షం వ్యక్తం చేస్తూ, గతంలో ఎం.ఆర్.పి.ఎస్.ఉద్యమంలో ముఖ్యులుగా పనిచేసి, ప్రస్తుతం ఇతర ఉద్యమాల్లో పనిచేస్తున్న మాదిగ నేతలు శుక్రవారం స్థానిక బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూల మాలలేసి, ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంఆర్‌పిఎస్. ఉద్యమ వ్యవస్థాపకులు పరుసు రమేష్ మాదిగ, దావులూరు దేవకుమార్ మాదిగ, చేవూరు మాల్యాద్రి మాదిగ, పరుసు మాల్యాద్రి మాదిగ, ఓబులాపురం మధు మాదిగ, దావులూరు జేమ్స్ మాదిగ పాల్గొన్నారు.

పింగళి వెంకయ్య జయంతి

ప్రజాశక్తి-కావలి : డాక్టర్ ప్రభాకర్ నాయుడు హాస్పిటల్ కావలిలో వివిధ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రభాకర్ నాయుడు, వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు, షేక్ ఖాదర్ బాషా మాట్లాడుతూ పింగళి వెంకయ్య సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ప్రియదర్శిని మహిళా మండలి, షేక్.ఖాదర్ బీ, పిఎంపి అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ పి.వి. రమణయ్య, ఆపద్భాంధవ సేవాట్రస్ట్ దామ మధు సూదన్‌రావు, రత్నమ్మ చారిటబుల్ ట్రస్ట్ ప్రసాద్ రావు, విశ్రాంత ఉప తహశీల్దార్ మొఘల్ శిరాజ్ బేగ్, లోకసత్తా మాలకొండారెడ్డి, గుడ్‌మెన్ బ్రహ్మయ్య, టైమ్ టు హెల్ప్ ఎన్.రమేష్, పరివర్తన రహిమాన్, వినయ్, ఘంటశాల రామచంద్రయ్య, షేక్.మస్తాన్, పి.ఆర్.ఒ. ఆనంద్, హాస్పిటల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : స్థానిక శ్రీ పొట్టి శ్రీరాములు మున్సిపల్ ఉన్నత సి.బి.ఎస్.ఇ. పాఠశాలలో శుక్రవారం జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య జయంతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సయ్యద్ హయ్యూల్ హయ్యూమ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పింగళి వెంకయ్య జీవిత విశేషాలు తెలియచేస్తూ, గొప్ప దేశభక్తుడని స్వాతంత్ర్య సమర యోధుడని, జెండా ఆవిష్కరణకర్త అని తెలియజేశారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు పాఠశాల హిందీ టీచర్ కె.విజయలక్ష్మి మాట్లాడారు. ఉపాధ్యాయులు బి.శాంతకుమారి, బి.శర్వాణి, కె.ఎస్.అంజాద్ అలీ, ఐ.శ్రీబివాసులు, షేక్ సాబిరాబేగమ్, ఎ.శ్రీలక్ష్మీ, ఎ.వి.సుబ్బయ్య ఎన్‌సిసి ఆఫీసర్ టి.కొండారెడ్డి పాల్గొని పింగళి వెంకయ్య గురించి తెలియజేశారు.

ప్రజాశక్తి-వెంకటాచలం : భారత స్వాతంత్ర సమరయోధుడు జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య 148వ జయంతి వేడుకలు జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉపకులపతి ఆచార్య ఎస్ విజయ భాస్కర్ రావు ముఖ్యఅతిథిగా విచ్చేసి పింగళి వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రిజిస్ట్రార్ డాక్టర్ కే సునీత, కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సిహెచ్ విజయ, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఉదయ్ శంకర్, అల్లం ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ కే విద్యా ప్రభాకర్, డాక్టర్ బివి సుబ్బారెడ్డి, తదితరులు ఘనంగా నివాళులర్పించారు.

కౌలు రైతులకు రుణాలు ఇవ్వాలి

ప్రజాశక్తి-కావలి : కౌలు రైతులకు పెట్టుబడి కింద ప్రభుత్వం రుణాలు మంజూరు చేసి ఆదుకోవాలని ఎపి కౌలు రైతు సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి జమలయ్య, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు షాన్‌వాజ్, రైతు సంఘ జిల్లా నాయకులు బలిజేపల్లి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని స్థానిక జర్నలిస్ట్ క్లబ్‌లో రైతుసంఘం ఆధ్వర్యంలో వారి మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ రాష్ట్రంలో కౌలురైతుల గుర్తింపు కార్డుల విషయంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యానికి గురిచేస్తున్నాయని మండిపడ్డారు. భూ యజమానులతో సంబంధం లేకుండా గ్రామసభల ద్వారా గుర్తింపు కార్డులను అందజేయాలన్నారు. ఎన్నికల హామీలలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కౌలు రైతులను ఆదుకుంటామని, పంట పెట్టుబడికి రూ.20వేల రుణ సహాయం ఆర్థికసాయం అందజేస్తామన్నారు. వాటిని వెంటనే మంజూరు చేయాలని కోరారు. కౌలు రైతులే లేకపోతే వ్యవసాయం చేసే వారే లేరని ప్రభుత్వాలు అన్ని విధాల వారిని ఆదుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా రైతు సంఘ కార్యదర్శి కె.రాజగోపాల్, సహాయ కార్యదర్శి కె.శివయ్య, వ్యకాసం అధ్యక్షులు డి దర్గాబాబు, తదితరులున్నారు.

మానవత్వం చాటుకున్న కానిస్టేబుల్

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పోస్ట్ ఆఫీస్ సెంటర్లోని ట్రాఫిక్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న ఏడుకొండలు ఓ చిన్న పిల్లల సైకిల్ విషయమై ఛేదించి వారి సైకిల్ క్షేమంగా ఇప్పించడం జరిగింది .గత మూడు రోజుల కిందట ఆర్టీసీలో డ్రైవర్ గా పని చేస్తున్న ఉద్యోగి యొక్క కొడుకు రేంజర్ సైకిల్ పోయింది శుక్రవారం సాయంత్రం పోస్ట్ ఆఫీస్ సెంటర్లో నుండి ఓ పిల్లవాడు తొక్కుకుంటూ వెళ తుండగా చూసిన పిల్లల్లో కానిస్టేబుల్ దగ్గరికి వెళ్లి సార్ మా సైకిల్ అది అని అనడంతో చేదించి మరి సైకిల్ తీసుకొచ్చి వివరాలు కనుక్కొని వారి సైకిలను అప్పగించడం జరిగింది. మానవత్వం చాటుకున్న కానిస్టేబుల్‌ను బాధిత కుటుంబీకులు, పోస్ట్ఆఫీస్ సెంటర్‌లోని స్థానికులు అభినందనలు తెలిపారు.

పెన్షన్ అందజేత

ప్రజాశక్తి-అనంతసాగరం : సచివాలయ ఎఎన్ఎం మస్తాన్ బీ, గ్రామ రెవెన్యూ అధికారి బాబు సొంత ఖర్చులతో నెల్లూరు నారాయణ వైద్యశాలలో చికిత్స పొందుతున్న వ్యక్తుల దగ్గరకువెళ్లి ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ అందజేశారు. ఈ సందర్భంగా మస్తాన్‌బీ, బాబును మండలం ఎంపిడిఒ తాజ్‌మస్రూర్, ఇన్‌ఛార్జి తహశీల్దార్ గిరీష్ అభినందించారు. పెన్షన్ అందజేసిన ఎఎన్ఎం, విఆర్‌ఒలకి కృతజ్ఞతలు తెలిపారు.

217జిఒ రద్దు మత్స్యకారులకు మేలు

ప్రజాశక్తి-ఉదయగిరి

217 జిఒ రద్దు చేయడం మత్స్యకారుల పాలిట వరం అని, టిడిపి మత్స్యకారులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్ పేర్కొన్నారు. ముందుగా ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్ గండిపాలెం ప్రాజెక్ట్ సమీపంలోని శివాలయం సందర్శించి పూజా కార్యక్రమములు నిర్వహించి, స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం గండిపాలెం ప్రాజెక్ట్‌పై మత్స్యకార సంఘం నిర్వహించిన అభినందన సభలో పాల్గొని టిడిపి సీనియర్ నాయకులు, నర్రవాడ ఎంపిటిసి మాదాల రామచంద్ర మరణం పార్టీకి తీరని లోటు అని గుర్తు చేసుకుని ఆయనకు శాంతి చేకూరాలన్నారు. రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చీకటి జిఒ217 రద్దు చేయడం వల్ల నియోజకవర్గంలో దాదాపు 4వేల కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందన్నారు. గత ఐదు సంవత్సరములలో జగన్ రెడ్డి ప్రభుత్వం పేదల సహాయం చేశారని చెప్పుకోవడం తప్ప పేదలకు ఎలాంటి పనులు, సహాయం చేయలేదని దుయ్యబట్టారు. మత్స్యకారులందరికీ టిడిపి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నిశాఖల అధికారులతో సమావేశాలు నిర్వహించానని, ప్రతిఒక్క శాఖను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇరిగేషన్ శాఖలో డ్యాముల నిర్వహణ కోసం ఒక్క రూపాయి కూడా లేదని, డ్యామ్ గేట్లకు గ్రీజు పెట్టేందుకు కూడా ఆ శాఖలో నగదు లేదని, డ్యాముల నిర్వహణ కొరకు సరైన సిబ్బందిని నియమించలేదని, సోమశిల, గండిపాలెం ప్రాజెక్టులను పూర్తిస్థాయిలో నిర్వీర్యం చేసి చెరువులు కాలువల నుండి పూడికతీతలు కూడా తీయలేదని దాని వల్ల డ్యామ్‌లో నీరు ఉన్న పొలాలకు అందించలేని పరిస్థితి ఏర్పడిందని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో ఇఇ ఆర్ వెంకటేశ్వర్లు, డిఇ చంద్రమౌళి, రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి మాజీ జెడ్‌పి చైర్మన్ చెంచలబాబు యాదవ్, రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి, మండల అధ్యక్షులు బయన్న కాకర్ల వెంకట్, నాయకులు రమేష్, మైనార్టీ నాయకులు రియాజ్, యువ నాయకులు సంధాని, శివ, రామయ్య, లక్ష్మయ్య, రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్

దావా సమన్లు
అండర్ ఆర్డరు 5 రూల్స్ 1& 5 ఆఫ్ సి.పి.సి
కనిగిరి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్. నెం.180/2022

మూల బుజ్జిరెడ్డి మరియు వగైరా ... వాదులు
వర్సెస్
షేక్ బాబు ....ప్రతివాది

టు
ప్రతివాది : షేక్ బాబు తండ్రి మస్తాన్
సాకిన్:తిమ్మారెడ్డిపల్లి గ్రామం,వరికుంటపాడు మండలం, శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా.

పై నంబరు దావా పరిహారములు పొందగోరి వాదులు మీ పైన దావా దాఖలు చేసియున్నారు.గనుక మీకు ఆక్షేపణలున్నచో తేదీ:12-09-2024న పగలు 10.00 గంటలకు మీరు స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై తెలుకొనేది. లేనిచో మిమ్ములను ఎక్స పార్టీగా తీర్మానించబడునని తెలుసుకొనేది.

// By order of the court //
వాయిదా తేదీ: 12-09-2024
కనిగిరి
తేదీ: 02-08-2024
అబ్దుల్ గఫార్ షేక్
వాది తరపు న్యాయవాది
కనిగిరి, ప్రకాశం జిల్లా.

IN THE COURT OF THE XXI JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD
O.S. No. 5570 of 2022

Between:-
Union Bank of India [A Govt. of India undertaking] [Formerly] Andhra Bank, Credit Card Division, Koti, Hyderabad, rep.by its Sr.Manager(Law)&Authorized Officer,
...Plaintiff
And
Sri. Musali Venu
...Defendant

To
Sri.Musali Venu, S/o.M.Thirupalu, Aged about 48 Years, Occ: Govt. Employee, O/o.Asst.Commandant,APSPF SDSTPS Nalatur, Nellore, Andhra Pradesh-524346

Take Notice that the above mentioned Suit is filed against you for recovery of a sum of Rs 1,90,002-63ps to wards utilization of Credit card. The above mentioned Suit is posted for your appearance on 13-08-2024.

In case of your failure to attend before the Court on **13-08-2024** at **10-30** A.M. either in person or through a Counsel the matter will be decided in your absence by setting you exparte.

(BY ORDER OF THE COURT)
T. Bhagya Raju & Associate
Advocates,
Counsel for the Plaintiff,
Flat No.402, Nirmal Ratna Aprts,
Opp: R.S.Brothers, Chandanagar,
Gangaram Village, HYDERABAD-50.